కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ఉద్దానంను విధ్వంసం చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు

రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ఉద్దానాన్ని విధ్వంసం చేస్తే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో దోపిడీకి పాల్పడితే సహించేది లేదని, అలా కాదని ముందుకెళ్తే ప్రజా ప్రతి ఘటన తప్పదన్నారు. బుధవారం మండలం ఒంకులూరు గ్రామంలో కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా బలవంతపు భూసేకరణ ఆపాలని కోరుతూ ఎయిర్ పోర్ట్ ప్రభావిత గ్రామాల్లో పర్యటించారు. అనంతరం కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో బలవంతంగా భూములు తీసుకోవడం వల్ల ఇక్కడ ప్రజలు నిరాశ్రయులు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి జరగాలంటే కార్పొ రేట్ కంపెనీలకు భూములు ధారదత్తం చేయడం ద్వారా కాదని, ఈ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా శివారు భూములకు రెండు పంటలకు నీరు ఇవ్వడం ద్వారా ప్రజల ఆదాయం పెరిగి జిల్లా అభివృద్ధి అవుతుందని ఆయన అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ఉద్దానాన్ని విధ్వంసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు,డా.వైయస్ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ సభ్యులు బత్తిని లక్ష్మణ్,సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల.మాధవరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు మద్దెల.రామారావు,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కోనారి .మోహన్ రావు, పి.ఓడబ్ల్యూ.యు , జిల్లా కార్యదర్శి పి కుసుమ, జీడి రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్,యస్. గణపతి, జోగి శ్రీదేవి,జె సింహాచలం, యస్ లక్ష్మినారాయణ,జి బాలకృష్ణ, జోగి కొందండరావు, రామాపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, ధనంజయరావు,డి రామారావు, యం తులసిరావు, గుంటు రామస్వామి, లండ రామ స్వామి, యం. సంతోష్, చిత్త గున్నయ్య,కోనేరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మాధురి

విశాలాంధ్ర-పలాస: మానవ అక్రమ రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి యు. మాధురి అన్నారు. బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ ఫయాజ్ అహ్మద్(గని) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్ర మంలో పాల్గొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు యు.మాధురి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చాలా భయంక రమైనదని ఈ విషయంలో ప్రజలు జాగురూకతతో ఉండాలని సూచించారు. వివిధ కారణాలవల్ల బాల బాలికలు అక్రమ రవాణాకు గురవుతున్నారని అంతేకాకుండా ఇతర దేశాలలో పని చేస్తున్న మహిళలు పట్ల చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని కొన్ని సందర్భాల్లో మానవ అవయవాలను అక్రమ రవాణా చేసి లబ్ధి పొందుతున్నారని ఇది చాలా అమానుషమని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపా ధ్యక్షులు బికేఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్, ఏజీపీ పిండి వెంకట్రావు, వై.హేమ కుమార్, కోత. రజిని కుమార్, చంద్రశేఖర్ శ్యాంసుందర్, చిట్టిబాబు, బి. కృష్ణారావు, రవికు మార్, సూపరింటెండెంట్ కృష్ణ,ఏఎస్ఐ గోవిందరావు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ధర్మారావు కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

చిట్టి చేతులు పెద్ద మనసుతో సాయం

విశాలాంధ్ర సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో 7వ తరగతి చదువుతున్న వడ్డితాండ్ర గ్రామానికి చెందిన మండల. వేణు అనే విద్యార్థి 'బోన్ క్యాన్సర్'తో వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం 25 లక్షల వరకు ఖర్చు వుతుందని వైద్యులు తెలియ జేశారు. తల్లిదండ్రులు పేద వారు కావటము వలన చికిత్స కొరకు పలువురి సహాయాన్ని అర్థిస్తూ ఉన్నారు. దీనిపై పాఠశాల విద్యార్థులు స్పందించి తమ సహచర విద్యార్థిని ప్రాణాపాయము నుండి కాపాడు టకు తమవంతు సాయంగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 12వేల100 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న చేతుల మీదుగా గురువారం బాధితుని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తమ సహచర విద్యార్థి వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సాయము చేయు టకు ముందుకు వచ్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తూట భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, బి.శ్రీనివాస్, అన్నాజీ, నాగేశ్వరరావు, శారదాంబ, లక్ష్మీనారా యణ, మురళీధర రాజు, రాము, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, సి.ఆర్.పి గిరి పాఠశాల కమిటీ సభ్యులు యువజన సంఘ నాయకులు అట్టాడ.తరుణ్ పాల్గొన్నారు.

అప్పన్న కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం పొత్రఖండ పంచాయతీ గ్రామంలో ఇటీవల వైసీపీ నేత బాక అప్పన్న (78) మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు బుధవారం పరామ ర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అప్పన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల వలస సర్పంచ్ మర్ల శంకరరావు, గోకర్ల ధర్మారావు, ప్రకాశరావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: రైతు సమస్యలు తీర్చడానికే మార్కెటు కమిటీలు పని చేయాలని, రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇచ్ఛాపురం మార్కెటు కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గొర్లెపాడు గ్రామంలోని మార్కెటు యార్డ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అశోక్, జనసేన ఇన్చార్జి దాసరి రాజులు పాల్గొన్నారు. మార్కెటు కమిటీ అధ్యక్షునిగా బి.మణిచంద్రప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దాసరి శేఖర్, మిగతా కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం ఏఎంసీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అశోక్‌తో కలిసి మనీచంద్ర ప్రకాష్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో కవిటి మండల టీడీపీ అధ్యక్షులు పి కృష్ణారావు,మాజీ జడ్పీటీసీ బి. రమేష్,సీపాన వెంకట రమణ,దక్కత డిల్లీరావు, శ్రీనివాస్ రౌళ్లో, వై. బాసుదేవు ప్రధాన్, సంతోష్ కుమార్ పట్నాయక్, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు,బీమారావు రౌళో,ఆశి లీలారాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచుకోవాలి

మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-టెక్కలి: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని మం డల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, ఆవశ్యకత మరియు అమలు వంటి విషయాలు గురించి తెలిపారు. ఈ చట్టం కింద ఎలాంటి అర్జీ వచ్చిన దాన్ని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో సమాచారం అందించడానికి కృషి చెయ్యాలని, అలసత్వం వహించకూడదని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. అలాగే పంటల బీమా పథకంలో ఎక్కువ మంది రైతుల్ని భీమా ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పంట నమోదు ప్రక్రియ మొదలు పెట్టాలని, పంట నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామ వ్యవసాయ సహాయకులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల నుండి గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ప్రాణాలను కాటేస్తున్న కాలుష్యం

- పరిశ్రమ నుంచి విచ్చలవిడుగా వెలువడుతున్న కాలుష్యం
- కేన్సర్, కిడ్నీ రోగాలుతో మంచం పడుతున్న ప్రజలు
- పరిశ్రమల కాలుష్యమే కారణమంటున్న వైద్యులు
- పట్టించుకోని కాలుష్యనియంత్రణాధికారులు

విశాలాంధ్ర -శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరంలో పారిశ్రామికవాడలో ఉన్న రసానియక పరిశ్రమలు వలను రణస్థలం మండల ప్రజలు ప్రాణాలు కాలుష్యకోరల్లో చిక్కుకొని నిత్యం రోగాలు భారిన పడుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు కేన్సర్, కిడ్నీ, రక్తహీణత, బోన్‌మెరో వంటి ప్రాణాంతక వ్యాధుల బారీనపడుతున్నారని..... ఇప్పటికే కొంత మంది మృత్యువాత పడగా మరికొంతమంది వ్యాధులు తీవ్రతతో మంచాన మగ్గుతు న్నారు. ఈ ప్రాంతంలో అరబిందో అఫ్టోరియా (అరబిందో) పరిశ్రమ ఉంది. ఈ పరిశ్రమ ద్వారా వెలువడే వ్యర్థాలు ,పైపులైన్‌లు ఎప్పటిక వ్పుడు లీకులు ఏర్పాడడంతో వ్యర్థాలు చెరువు, తాగునీరుతో కలిసిపోయి అటు జీవరాసులకు, పంట పొలాలకు వ్యాధులు సంభ విస్తున్నాయి. కాలుష్యం రోజు రోజుకు అధికం కావడంతో పరిశ్రమలు ఎటువంటి కాలుష్య నివారణ చర్యలు చేపట్టకుండా పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నాయి. పర్యావరణ అధికారులు ప్రతి రెండునెలలకు ఒకసారి పరిశ్రమల కాలుస్య నియంత్రణ పద్దతులు పాటించేలా చర్య లు తీసుకోవాలి. ఆ దిశగా పర్యావరణ అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో అరబిందో పరిశ్రమ యాజమాన్యాం కనీస స్థాయిలో కూ డా కాలుస్య నియంత్రణ పద్దతులు పాటించటంలేదు. పర్యావరణ అధికారులు పరిశ్రమల వ్య ర్థాలపై సరైన చర్యలు చేపట్టక పో వడంతో యాజమా న్యాలు తమ ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తు వ్యర్థా లను జన సంచారం ప్రదేశాల్లోకి విడిచి పెడుతున్నారు. దీంతో కాలుష్య నియంత్రణాధికారుల తీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండల పరిధిలో ఉన్న 13 రసాయనిక పరిశ్రమల వలన వెలువడే వ్యర్థాలతో ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతు న్నామని ప్రజలు వాపోతున్నారు. పైపులైన్లుల్లో లీకులు ఏర్పడి వ్య ర్థాలతో పంట పొలాలు సర్వనాశనం చేస్తున్నాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నా రు. పరిశ్రమలు కాలుష్యమే ప్రజలకు దీర్ఘకాలిక వ్యాదులు వైద్యులు కృష్ణ చైతన్య ఇటీవల ఈ వ్యదులుపై పాతర్లపల్లి ప్రభుత్వ వైద్యులు కృ ష్ణ చైతన్యను విశాలాంధ్ర వివరణ కోరగా ఈ ప్రాతంలో రసాయనిక పరిశ్రమలు ఎక్కువగా కాలుష్యం విడుదల చేయటం వలన కేన్సర్, కిడ్నీ, బోన్‌మెరో తదితర దీర్ఘకాలిక వ్యాధులు ప్రజలకు వస్తున్నాయని వివరించారు. నారువ గ్రామానికి చెందిన జీరు అప్పన్న రెండు కిడ్నీలు పాడైపోవడంతో మంచా నపట్టాటని కుటుంబ సభ్యులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

రహదారుల భద్రతే ప్రథమం

బ్లాక్ స్పాట్లు, కెమెరాలు, వైద్య సేవలపై దృష్టి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రహదారుల భద్రతపై నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డితో కలసి వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రజల ప్రాణాలు రక్షించాలంటే రహదారులు సురక్షితంగా ఉండాలని పేర్కొన్న కలెక్టర్ సామాన్య వర్షాలు పడితేనే జాతీయ రహదారులపై నీరు నిలుస్తోంది. వాహనదారుల ప్రాణాలకు ముప్పు తలెత్తుతోంది. స్వయంగా పలాస వద్ద సర్వీస్ రహదారి పరిశీలించాను. సర్వీస్ రోడ్ల నిర్వహణ దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎన్హెచ్ఏఐ అధికారులను తక్షణ చర్యలకు ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, ముఖ్యంగా పైడిభీమవరం పారిశ్రామికవాడ రహదారి ప్రాంతాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను చీల్చి అక్రమంగా వాహనాల రాకపోకలకు మార్గం చేసేవారి పై కేసులు నమోదు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందేనని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యసేవలు అందేలా ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలని, 1033 హెల్ప్‌లైన్ బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలని, మలుపుల వద్ద బ్యారికేడ్లు, స్టాపర్లు, ప్రమాద సంకేత బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించేవారిపై జరిమానాలు విధించి కేసులు నమోదు చేయాలని సూచించారు.

సమావేశంలో ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రమాదాల దర్యాప్తుకు సీసీ కెమెరాలు కీలకం. జిల్లాలో కొన్ని కెమెరాలు పనిచేయడం లేదు. ముఖ్యంగా రాత్రివేళల్లో అవి ఆగిపోతున్నాయి. వాటి నిర్వహణపై పర్యవేక్షణ కావాలని పేర్కొన్నారు. దీనిపై ఎన్హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ తివారి స్పందిస్తూ "పవర్ సప్లైలో అంతరాయం వల్ల సమస్యలు వస్తున్నాయి. తగిన సాంకేతిక పరిష్కారాలను త్వరలో తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు గత మూడేళ్ల రోడ్డుప్రమాదాల గణాంకాలను సమీక్షించారు. 2023లో 810 ప్రమాదాలు, 297 మరణాలు, 529 గాయాలు నమోదు కాగా, 2024లో (జూలై వరకు) 610 ప్రమాదాలు, 279 మరణాలు, 902 గాయాలు చోటుచేసుకున్నాయి. 2025లో (జూలై వరకు) ప్రమాదాల సంఖ్య కొంత తగ్గి 497గా నమోదైంది. కానీ మరణాలు 153, గాయాలు 409గా ఉండడం ఆందోళన కలిగిస్తోందని వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ పి. సత్యనారాయణ, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ విజయ సారథి, ఎన్హెచ్ఏఐ పీడీ తివారి, డిపిఓ భారతి సౌజన్య, డీఎస్పీ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

రైతాంగం అభివృద్ధి టీడీపీ లక్ష్యం

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతాంగ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆ దశగా చర్యలు చేపట్టి ముందుకు సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండలం, కోసమల గ్రామంలో బుధవారం జరిగిన కోసమాల వ్యవసాయ పరమతి సంఘం నూతన సంఘ అధ్యక్షులుగా సలాన మోహన్ రావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతాంగానికి ఉపయోగపడే వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పిఎసిఎస్ లను అభివృద్ధి పరచడంతో పాటు తద్వార రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా చర్యలు చేపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక మండల దేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు లోతుగడ్డ తు లసి వరప్రసాద్, బైరాగి నాయుడు, తులుగు తిరుపతిరావు, మాజీ మండల అధ్యక్షులు బైరసింగి లక్ష్మీనా రాయణ, మాజీ మండల ఉపా ధ్యక్షులు బైరసింగి దినకర్, మాజీ మండల పార్టీ అధ్య క్షు లు అనపాన రాజశేఖర్ రెడ్డి, బొచ్చు ప్రసాద్, ఎస్. సుబ్బారావు, లోకనాథం, పరమేశ్వర్ రెడ్డి, శ్రీధర్, చంద్రశేఖర్, గణపతి, దేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సుపరిపాలనకు చిరునామ టీడీపీ :ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం రూరల్: సుపరిపాలనకు చిరునామ తెలుగు దేశం పార్టీ అని, రాష్ట్రంలో, శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధి శకం మొదలైందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం శిలగాం సింగువలస గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా ఎమ్మెల్యే బుధవారం పర్యటించి మాట్లాడుతూ సుపరిపాలన టీడీపీతోనే సాధ్యమని, కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతీ గ్రామాన్ని పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను తీరుస్తామని, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, సమస్యలపై ఆరాతీసారు. కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని, రానున్న కాలంలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రజాసేవకే నేను రాజకీయంలోకి వచ్చానని, ప్రతీ కార్యకర్తకు, పార్టీతో సంబంధం లేకుండా ప్రజలందరి సమస్యలను నా భుజానవేసుకొని, నా సమస్యగా భావించి పరిస్కారమయ్యేవిధంగా చూస్తానని, గ్రామ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ముగ్దుణ్ణయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష బృందం, ఇతర నాయకులు, ఇన్చార్జ్‌లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జోంనకి పరిధిలో వ్యవసాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలముజోనంకి రైతు సేవా కేంద్రంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం,శ్రీకాకుళం వారు ఖరీఫ్ 2025 సీజన్ లో వరి పంటలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి శిక్షణా కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కేవి కే ఆమదాలవలస ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, సైంటిస్ట్ డాక్టర్ యస్ కిర ణ్ కుమార్ జిల్లా వనరుల కేంద్రం ఏ ఓ,శ్రీ వై సురేష్, మండల వ్యవసాయాధికారి కె.రవికుమార్, వి.ఏ.ఏ రైతులు పాల్గొన్నారు.

మండలంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

మండల వైసీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం: వైఎస్సార్ సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో అనే కార్యక్రమం.బుధవారం మండలంలో జరిగింది మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ పర్యవేక్షణలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ...రీకాల్ చంద్ర బాబు మేనిఫెస్టో అనే కార్యక్రమం పింద్రు వాడ సర్పంచ్ ప్రతినిధి గడియా సుధీర్ అధ్యక్షతన పింద్రువాడ గ్రామ పంచాయితీలో గడపగడపకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ ...ఇంటింటి ప్రచా రం, నిర్వహించడం జరిగింది అంబావిల్లి గ్రామపంచా యతీలో ఎంపీటీసీ సభ్యురాలు లుకలాపు సావిత్రమ్మ, మండల వైసీపీ ఉపా ధ్యక్షుడు సిమ్మ తేజ అధ్యక్షతన ...బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది. కిట్టాలపాడు పంచాయతీ లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం లుకలాపు శ్రీనివాస్ అధ్యక్షతన గడపగడప ప్రచా రం. బాబు షూరిటీ ...మోసం గ్యారెంటీ... రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో అనే ప్రచార కార్యక్రమం కిట్టలాపాడు గ్రామంలో గడ ప గడపకు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హీరమండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, సిమ్మ సన్యాసి, సిమ్మ పాపయ్య, పొట్నూరు సింహాచలం, పద్మనాభం, చిన్నారావు గొంటి చిన్నమనాయుడు, గౌరి నాయు డు, నడిమింటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా 'బెండి'

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బెండి నర్సింగరావు నియమి తులైనట్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ జగ దీష్, సనపల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభలో ఎన్నికలు నిర్వహించారని, అనివార్య కారణాల వల్ల శ్రీకాకుళం జిల్లాకు కేటాయిం చిన కార్యవర్గ సభ్యుని పదవి ఖాళీగా ఉండిపోయిందని, జిల్లా కమిటీ సమావేశంలో దాన్ని భర్తీ చేయడానికి నర్సింగరావు పేరును సిఫార్సు చేసినట్టు వివరించారు.ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం ఈ సిఫార్సును ఆమోదిం చిందని తెలిపారు.టెక్కలికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నర్సిం గరావు గతంలో యూనియన్ జిల్లా కార్యదర్శిగా కూడా పని చేశారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, నర్సింగరావు నియామకానికి హర్షం వ్యక్తం చేశారు.ఆయనతో పాటు ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పైడి బాలకృష్ణ, ఎం వాసు,రాష్ట్ర కౌన్సిలర్లు కొంచాడ రవికుమార్, జీ శ్రీనివా సరావు, కుంచె చిన్నారావు,స్మాప్మా జిల్లా అధ్యక్షుడు సు న్నం చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనకల రామారావు హర్షం వ్యక్తం చేసారు.

నీటి సమస్య పరిష్కారం -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-సోంపేట, కంచిలి: కంచిలి మండలం పెద్దపాత్ర వ డ గ్రామంలో నెలకొన్న నీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఆగ్రామంలో మంచి నీటి సమస్యను గూర్చి కంచిలి మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అధికారులను గ్రామానికి పంపించి మంచినీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో సంబరపడిన గ్రామస్తులు బుధవారం మాదిన రామారావుతో కలిసి ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

విశాలాంధ్ర -కవిటి: ఉత్తమ సేవలు అందించడం ద్వారా ఉద్యోగికి గుర్తింపు వస్తుందని, ఎంఈవో ధనుంజయ మజ్జి, ప్రధానోపా ధ్యాయులు పి.శ్రీధర్ అన్నారు.కవిటి మండలం పాత కొజ్జిరియా ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు పి.నవత, బి.పద్మకుమారి, పి. వాసుదేవరావు, చంద్రశేఖర్, జగన్నాధ సాహూ, పి.హరిబాబు, దేవరాజు త్రిపాఠిలను బుధవారం పాఠశాల వద్ద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు,ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - పోలాకి: పోలాకి సబ్ స్టేషన్ పరిధిలోగల, 33. 11 కేవీ ఫీడర్ నందు వర్క్ జరుగుతున్న సందర్భంగా 01. 08.2025 శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పోలాకి, గొల్లలవలస, సంతలక్ష్మీ పురం, కొండలక్కివలస, తోటాడ, సుసరాం, తోటాడ స్టోన్ క్రసర ఇండస్ట్రీస్ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - టెక్కలి నరసింహ కుమార్ తెలిపారు.

వెంకయ్య పేట ఈనామ్ భూముల పరిష్కారం

- హైకోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు సెటిల్మెంట్
- రెవిన్యూ కేటాయింపులే తరువాయి

విశాలాంధ్ర-ఆమదాలవలస: దశాబ్దాల కాలంగా వెంకయ్య పేట రెవెన్యూ పరిధి ఈనాం భూములు సమస్య పరిష్కారం కాక అటు సాగు చేసే రైతులు ఇటు ఇనామిదారు దూర్వాసుల సుబ్బారావు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ భూములు తమదంటే తమదని కోర్టులో వాదనలు వినిపించారు. ఎట్టకేలకు కోర్టు ఇనామ్‌దారు రైతుకు వన్ బై థర్డ్(1/3) సెటిల్మెంట్ విధానాన్ని అవలంబిం చాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలను అందించింది. వెంకయ్య పేట, లక్ష్ముడుపేట, కొర్లకోట గ్రామాలకు చెందిన సుమారు 380 మంది రైతులు 507 ఎకరాల ఈనాం భూములను సాగు చేస్తున్నారు. ఇరు వర్గాలకు కోర్టు అనుకూల తీర్పు అందించిన తర్వాత సంబంధిత రైతులకు రెవిన్యూ అధికారులు సమన్వయపరిచి భూములు వివరాలు తెలియజేసి పాసు పుస్తకాలను తీసుకోవాలని స్పష్టం చేశారు. దశాబ్దాల తరబడి కోర్టు లో అటు సాగు రైతులు ఇటు భూయజమాని పోరా టాలు చేశారు. ధర్మాసనం తీర్పు వెలువడినప్పటికీ ఇరువర్గాలు సమన్వయ రహితంతో కాలయాపన జరిగింది. భూయజమాని ఆశ్రయించడంతో ఎట్టకే లకు భూ సమస్యకు పరిష్కారం లభించింది సుమారు 507 ఎకరాల భూమిలో 60.58 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. చెరువులు, బట్టీ ,రోడ్ల తదితర ప్రభు త్వ కార్యాలయాలు తో కూడిన భూములుగా గుర్తిం చారు. ఇందులో 65 శాతం పల్లం 35 శాతం మెట్టు భూములు ఉన్నాయి. వెంకయ్య పేట రెవిన్యూ పరి ధిలో సర్వే నెంబరు ఒకటి నుంచి ఈనాం భూములు ఉన్నాయి. గతంలో అచ్చన్నపేట ఈనాం భూములు కోర్టు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనాం సెటిల్మెంట్ ద్వారా రెవెన్యూ అధికారులు సాగు రైతు లకు రిజిస్ట్రేషన్ చేసి అందించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చి న ఆదేశాలతో రెవిన్యూ యంత్రాంగం లో కదలిక వచ్చింది. రైతులను సమన్వయపరిచి వన్ బై థర్డ్ సర్దుబాటుకు అంగీకారం ఏర్పడడంతో రైతులకు ఆ భూమిని అప్పగించేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉంది. దశాబ్దాల పోరాటం ఫలించి ఈనామ్ దారునికి ఒక వాట, సాగు రైతుకు రెండు వాటాలుగా దక్కనుంది. సర్వే నిర్వహించి ఎవరి వాటాలు వారు సొంతం చేసుకోవచ్చని రెవెన్యూ అధికారులు తెలి పారు.

ప్రభుత్వ నిబంధనలను పాటించాలి : ఐటీడీఏ పీడీ కూర్మారావు

విశాలాంధ్ర- మందస: వసతి గృహాలలో ఉంటూ చదు వుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనలు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీడీ పైడి కూర్మా రావు అన్నారు. సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖల పరిధిలో నడుస్తున్న అన్ని హాస్టల్స్ కు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు బుధవారం మందస మండలం కిల్లోయి కాలనీలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను మండల వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట మరియు భోజన గదులను త్రాగునీరు ఆర్వో ప్లాంట్ ను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పాఠశాల ఆవరణలో ఎక్కడ పిచ్చి మొక్కలు గాని, చిన్న చిన్న నీటి నిల్వలు కూడా ఉండకుండా జాగ్రత్త వహించాలని ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్ రావు మరియు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ ముఖలింగంతో పాటు వార్డెన్ నారాయణ, ఉపాధ్యాయులు చంద్రమణి ,ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెరిగిన ప్రవేశాలు

విశాలాంధ్ర-పలాస: విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు తోడుగా ప్రణాళికాబద్ధమైన బోధనతో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరు గ్రూపులతో, ఉత్తమ ఫలితాలతో ఎక్కువ మంది విద్యార్థులతో.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకత పొందిందని కళాశాల ప్రిన్సిపల్ కుప్పిలి నరసింహమూర్తి తెలిపారు. జులై 31న రెండవ విడత ఇంటర్ ప్రవేశాలు ముగియనున్న నేపథ్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇంత వరకూ ప్రథమ ఏడాదిలో 390మంది విద్యార్థులు చేరారని చెప్పారు. అలాగే ఇంటర్ పరీక్షల్లో ఫస్టియర్ 75శాతం, సెకండ్ఇయర్ 85శాతం ఫలితాలు సొంతమయ్యాయన్నారు. కళాశాలలో అమల వుతున్న మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉచి తంగా పాఠ్య పుస్తకాలు, నోట్సుల పంపిణీ విద్యార్థు లకు ఎంతో ప్రయోజనకారి అని, అనుభవం, అర్హత ఉన్న అధ్యాపకుల బోధన, వెనుకబడిన విద్యార్థులతో పాటు వసతి గృహాల్లో విద్యార్థుల చదువుపై ప్రత్యేక పర్యవేక్షణ చూపుతున్నట్టు ప్రిన్సిపల్ వివరించారు.

నీట్ ర్యాంకర్ కురామరాజు అభినందన పురస్కారం

విశాలాంధ్ర-హిరమండలం: 2025 లో నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 12,392 సాధించిన మండలం లోని జిల్లేడు పేటగ్రామం నకు కు చెందిన కొర్ను వంశీకృష్ణ కురామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్య క్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కల్లట ప్రాథమిక పాఠ శాల ఆవరణలో హిరమండలం మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతనరామరాజు అభినందన పుర స్కారం ప్రధానం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులైన కొర్ను ధనుంజయ దంపతులకు, విద్యార్థి మొదటి గురువైన పీస చిన్నారావుకు సన్మానం ఈ సందర్భంగా వారికి సన్మానం చేశారు.ముఖ్య అతిథులుగా మండల పరిషత్ ప్ర త్యేక ఆహ్వానితులు టి.తిరుపతి రావు, జడ్పి.టి.సి. బుచ్చిబాబు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూఉన్నత చదువులు చదివి, సేవాభావంతో పేద ప్రజలకు సేవ చేయాలని, తద్వారా గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపా ధ్యాయులకు ,దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ. సి.ఎస్. అధ్యక్షులు గోళ్ళ సింహాచలం, కల్లట సర్పంచ్ లావేటి.లీలావతి, ధనుపురం సర్పంచ్ డిల్లేశ్వరరావు, ఎస్.ఎం.సి. చైర్మన్ ఎస్. శంకరరావు , జడ్పీ. హెచ్.ఎస్.ఆవలింగి ప్రధానోపాధ్యాయురాలు జే. సరోజిని, రిటైర్డ్ ఎం. ఈ. ఓ.డి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం. సోంబాబు, ఎ. అశోక్, గ్రామస్తు లు పాల్గొన్నారు.

వరి ఎద సాగులో యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలంలో ఈ ఏడాది అనేక గ్రామాల్లో వరి ఎద సాగుపద్ధతిలో చేపడుతున్న నేపథ్యంలో ఆయా రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి తెలిపారు. ఆయన బుధవారం లక్కవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు అనేక సూచనలు అందజేశారు. 25 నుంచి 30 రోజుల్లోపల మొక్క పెరుగుదలకు 2వ దఫా కలుపు మందు బిస్పైరి బ్యాక్ సోడియం వాడుకోవాలని సూచించారు. మందు వాడేటప్పుడు నేలలో తేమ ఉండాలని సూచించారు. ఎరువులు మొదటి దశలో భాస్వరం, పొటాష్ తప్పక వాడాలని సూచించారు. అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో లభిస్తాయని తెలిపారు. పంటల బీమా కోసం రైతులు ఎకరాకు 160రూపాయలు బీమా చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో సనపల శ్రీరామ్మూర్తి, తేజేశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర,కొత్తూరు :కొత్తూరు మండలంలో మెట్టూరు గ్రామా పంచా యతీ పరిధిలో "సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రీకాకు ళం పార్ల మెంట్ తెదేపా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కల మట వెంకటరమణ మూర్తి .పాల్గొన్నారు ఏడాది గా టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన మరియు టీడీపీ టీమ్ వివరించారు కర పత్రాలను ఇచ్చారు ఈ .కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ బర్రిగో విందరావు, బర్రి రాజశేఖర్, ధర్మారా వు మాస్టర్, క్లస్టర్ ఇంచార్జ్ కుద్ది గాం గ్రామా సర్పంచ్ నెల్లి అచ్చుతారావు, ఎన్ కె పురం సర్పంచ్ కోప్పల రామకృష్ణ, త్రినాథరావు, ఉ మా, పిండి అప్పన్న, పొర్ల గోవిందరావు, శాంతరావు, ప్రసాద్, తిరు పతి, సురేష్, యోగి, దేవదాసు, తవిటినాయుడు లతో పాటు ముఖ్య నాయకులు తదితరులున్నారు

శుక్రవారం విద్యుత్ అంతరాయం-ఏఈ సూర్యారావు

విశాలాంధ్ర-జలుమూరు: వినియోగదారులకు విజ్ఞప్తి 33/11కేవీ బుడితి సబ్ స్టేషన్ పరిధిలోగల,11కేవీ శ్రీముఖలింగం మరియు అందవరం ఫీడర్స్ పరిధి లో గల చెట్టుకొమ్మలు తొలగించడానికి మరియు మరమత్తులు కొరకు తేదీ, 01:08:2025 శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు జలుమూరు మండల పరిధిలోగల కొమనపల్లి, లమంచిలి, అక్కురడ చెన్నైవలస, చ్యుతాపురం, నగరి కటకం, శ్రీముఖలింగం, కరకవలస, బైదలపురం,సురవరం తిమడం పర్లం, పర్లం మాకివలస, రామకృష్ణాపురం, అందవరం జోగులపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్టెక్కలి ఈ. నరసింహతకుమార్ కోరుతున్నారు.

ఐటీడీపీ మండల అధ్యక్షుడుగా వావిలాపల్లి సాయి

విశాలాంధ్ర-హిరమండలం: తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా విభాగం ఐటీడీపీ మండల టీడీపీ అధ్యక్షుడు గా హిరమండలం నకు చెందిన వావిలాపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షుడుగా పోతురాజు బాలకృష్ణ, సెక్రటరీ గా కొంచాడ వెంకటరమణ నియమితులు అయినట్లు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ మేరకు జిల్లా కమిటీ నుంచి ఉత్తర్వులు అందినట్లు సాయి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి చేసిన సేవలకు గాను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గుర్తింపు నిచ్చారని మాకు ఎమ్మెల్యే ఎం జి ఆర్ ఆసిస్సులతో నిండు గా ఉన్నాయని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలిపారు. ఐ టీడీపీ వింగ్ రథసారథి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ టీమ్ లోనికి మండల అధ్యక్షులు గా పదవి పొందడం ఆనందంగా ఉందని సాయి పేర్కొన్నారు.

అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు సిద్ధం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ గొప్ప సంచాలకులు జగన్మోహన్రావు అన్నారు. మండలం నీలం పేట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డి ఎ పి ఎరువుల పంపిణీ చేశారు. వరి పంటపై ఆయన రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ఎదలో కలుపు నివారణ, వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతు లు, ఎరువులు వినియోగం వంటి అంశాలపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులను వ్యవసాయ అధికారులు సూచన మేరకే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు స్థానిక వ్యవసాయ అధికారి ఎస్ గోవిందరావు, వి. ఏ. ఏ డి. అప్పన్న, పలు రైతులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్స్టేషన్ పరిధిలోని మాణిక్యపురంలో 11 కేవీ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్లనందు ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బొరివంక సబ్స్టేషన్ పరిధిలోని మాణిక్యపురం, బల్లిపుట్టుగ, వరక, కుసుంపురం, బి.గొనపపుట్టుగ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగునని పలాస విద్యుత్ శాఖ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పారిశ్రామికవాడలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి ఇంగిలిగాం వద్ద గల పారిశ్రామికవాడలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, ఏపిఐఐసి కమీషనర్ జయచంద్ర అన్నారు. బుధవారం పారిశ్రామికవాడ లోని వ్యాపారులతో అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఐఐసి అధికారులు మాట్లాడుతూ ఐఎఎల్ఎ ద్వారా పారిశ్రామికవాడలో ఎంత వరకు ఏ విధమైన పనులు చేపట్టారు. వాటికి ఎంత ఖర్చు అయ్యింది. ఇంకా నిధులు ఎంత మేరకు మిగిలి ఉన్నాయనే వాటిపై వ్యాపారుల నుంచి అరా తీశారు. పారిశ్రామికవాడలో అత్యవసరంగా చేపట్టవలసిన మౌళిక సదుపాయాలు గురించి సుదీర్ఘంగా చర్చిందారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి కొంచాడ వినయ్, ఉ పాధ్యక్షులు తాళాను శ్రీనివాసరావు, తాళాను వరసింహమూర్తి, శాసనపురి పాండురంగారావు, మల్లా కాంతారావు, పెంట సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గోతుల మయం లబ్బ గ్రామ ప్రధాన రహదారి

విశాలాంధ్ర,కొత్తూరు : మండలం లబ్బ గ్రామం ప్రధాన రహదారి పరమ అధ్వాన్నంగా మారింది సుమారు రెండు కిలో మీటర్ల ఈరోడ్డు ఏళ్ల తరబడి మరామత్తులకు నోచుకోలేదు. అడుగు.అడుగునా గోతులు.రాళ్ళు తేలాయి. ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు వర్షం పడితే చాలు రోడ్డు యేదో .గొయ్యిలు ఏవో .తెలియని స్థితి..ఈ లబ్బ రోడ్డు . లబ్బ .గ్రామనికే కాకుండా కాకరగూడ.మరి కొన్ని.గిరిజన గ్రామాలు కు.కూడా రోడ్డు సౌకర్యం సమకూరుతుంది ఇంత . ప్రాదాన్యత ఉన్న లబ్బ గ్రామ రోడ్డుకు. పూర్తి స్థాయి మరామత్తులు చేపట్టాలని పి.ఆర్ శాఖ అధికారులను లబ్బ గ్రామ ప్రజలు కోరుతున్నారు

రహదారిపైనే గోశాల..

- విచ్చలవిడిగా రహదారులపై తిరుగుతున్న గోవులు.
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు... అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలు.
- మంత్రి పర్యటన ఉందంటే గోవులు మాయం, తరువాత రోడ్లపైనే దర్శనం.
- మంత్రి అచ్చన్న మాట లెక్కచేయని అధికారులు.



విశాలాంధ్ర-టెక్కలి: గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో వివిధ జంక్షన్ లలో రహదారుల పైన గోవుల సంచారం ఎక్కువ అవుతూ రహదారులపై తిష్ట వేయడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తరచూ రోడ్లపై అధిక సంఖ్యలో గోవులు తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి ప్రభుత్వ ఆసు పత్రి ప్రక్కన ఉన్న స్థలములో గోసాల ఏర్పాటు చేయడం అందరికీ తెలిసినదే. రోడ్లపై ఉన్న గోవులన్నిటిని గోసాలకు తరలించాలని రోడ్లపై ఒక్క గోవు కూడా కనబడకూడదని పంచాయతీ అధికా రులకు ఆదేశించారు. అయితే పంచాయితీ ఈవోలు మార్పులుతో మళ్లీ ఎప్పటి లాగే యధావిధా తథా రాజ్యాంగ మారిపోయింది. మరలా రహదారులపై ఎప్పటిలాగే గోవుల తిష్ట వేయడం మొదలైంది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యట న ఉంటే గోవులు అన్ని మాయమవుతున్నాయని, పర్యటన ముగిసిన తరువాత మళ్లీ గోవులు అధిక సంఖ్యలో రోడ్లపై దర్శనమిస్తు న్నాయని స్థానికులు గుస గుసలాడుకుంటున్నారు. గత పర్యటనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ శంకుస్థాపనకి వచ్చిన మంత్రి పంచాయతీ ఈవో వెంకట శ్రీనివాసరావు కు ఇకనుండి రోడ్లపై ఒక్క గోవు కనిపించిన సహించేది లేదని, గోవు కనిపిస్తే సస్పెండ్ చేస్తానని ఆదేశించారు. అయినప్పటికీ ఏ మాత్రం భయం లేకుండా మంత్రి మాటలు అధికారులు లెక్కచేయకపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇప్పటికైనా రోడ్లపై తిష్ట వేస్తున్న గోవులను దూర ప్రాంతాలకు తరలించి, ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ఉన్నత అధికారులకు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు కోరుకుంటున్నారు.

పెదపాడులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరాపై సూచనలు

రెండు రోజుల్లోగా పరిస్థితి మెరుగుపడాలని అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరపాలక సంస్థలో విలీనమైన పెదపాడు పంచాయతీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా చేపట్టిన ఈ పర్యటనలో స్థానిక పొందర వీధి, రామాలయం వీధుల్లో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కాలువల పరిశుభ్రత, చెత్త సేకరణ, తాగునీటి సరఫరా ఆదేశాలు జారీ చేశారు.

- ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్...

పర్యటన సందర్భంగా కలెక్టర్ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, మహిళలు తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల ఫిర్యాదులపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ "తాగునీటి సరఫరాలో అంతరాయం ఉందని మహిళలు ఫిర్యాదు చేస్తున్నారు. పారిశుద్ధ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలి. మరో రెండు రోజుల్లో మళ్లీ పెదపాడుకు వస్తా. అప్పటికి పరిస్థితి మెరుగై ఉండాలని ఆదేశించారు. పెదపాడులో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడేలా, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా తక్షణమే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ ఆకస్మిక పర్యటనలో మున్సిపల్ కమిషనర్ బి.వి.డి. ప్రసాద్ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జానకీ పాల్గొన్నారు. సాక్షాత్తు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి అయిన, కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో రెండు రోజుల్లోగా పెదపాడులో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బదిలీలపై వచ్చిన ఉద్యోగులు సక్రమంగా మ్యాపింగ్ చేయండి

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో బదిలీపై వచ్చిన సచివాలయ ఉద్యోగులు ఆగస్టు నెల పెన్షన్ల పంపిణీకి సక్రమంగా మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో అడ్మిన్ కార్యదర్శులు వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో సచివాలయంలకు కొత్తగా వచ్చిన సిబ్బంది అందరినీ క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేసి పెన్షన్లను సక్రమంగా అందేటట్లుగా చూడాలని ఆదేశించారు. పెన్షన్ పంపిణీలో పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బంది కానీ అసౌకర్యం గాని కలుగకుండా వ్యవహరించాలని అన్నారు. కొత్తగా వచ్చిన కార్యదర్శులు ముందుగానే వారు పెన్షన్లు పంపిణీ చేసే ప్రాంతాలను చూసుకొని దానికి తగ్గ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. ప్రస్తుతము రాష్ట్రంలో అమలవుతున్న పి 4 సర్వేను వేగవంతం చేసి మార్గదర్శకులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా కమిషనర్ నడిపేన రామారావు సూచించారు. ఈ సమావేశంలో సచివాలయం నుండి వచ్చిన అడ్మిన్ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మం డలంలో గల పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రి కల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండ లంలో కొత్తవలస, పాతూరు, నిమ్మతోర్లాడ, జీకే వలస, కొరపాం, చేవనపేట గ్రా మాల్లో విద్యుత్ పనులు, విద్యుత్ లైన్ల మార్పుట, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం వలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలియజేశారు. ఈ అంత రాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహిం చాలని సూచించారు.

జగన్ పాలనలో సంక్షేమం,చంద్రబాబు పాలనలో దగా

బాబు షూరిటీ మోసం గ్యారెంటీలో వైసీపీ నేతలు ధ్వజం

విశాలాంధ్ర-కవిటి: వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు భరోసా ఉంటే చంద్రబాబు పాలనలో ప్రజలు మోసానికి గురయ్యారని ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం కరాపాడు పంచాయతీ తోటూరు గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అధికార ప్రభుత్వం పథకాలు పేరుతో ప్రజలకు చేస్తున్న అన్యాయా న్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైసిపి మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్ తో కలిసి ప్రజలకు వివరించారు. నవరత్నాలతో ప్రజలకు సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి అందిస్తే, సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే చంద్రబాబు మాట తప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు ఎలమంచి నీలయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యూరియా మోతాదు తగ్గించాలి

- మండల వ్యవసాయ అధికారిని పిరియా శ్రీదేవి

విశాలాంధ్ర-కవిటి: రసాయన ఎరువుల వాడకంలో యూరియా మోతాదు తగ్గించాలని కవిటి మండల వ్యవసాయ అధికారిని పిరియా శ్రీదేవి రైతులకు సూచించారు.ఈ మేరకు బుధవారం సిలగాం, బెలగాం గ్రామాల్లో వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నాట్లు వేసే విధానాన్ని పరిశీలించారు. ఎస్ పి కే కాంప్లెక్స్ ఎరువుల వాడకం వల్ల యూరియా వాడకం తగ్గించవచ్చని రైతులకు సూచించారు.రసాయన ఎరువులు వాడాల్సిన మోతాదు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, విహెచ్ఏ సింహాచలం, విఏఏ దీక్షిత్, రైతులు పాల్గొన్నారు.

దళితుల అనుభవంలో ఉన్న భూమిపై రాజకీయం తగదు

విశాలాంధ్ర - పోలాకి: దళితులు అనుభవంలో ఉన్న భూమి వారికే చెందాలని రాజకీయం తగదని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహా చలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం పిరువాడ పంచాయతీ గవరం పేట గ్రామంలో ఉన్న వివాదస్పద స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి గ్రామ దళితులు ఆ స్థలంలో పశువులు మేపుకుంటూ, కొండగుట్ట కావడం వల్ల ఆ ప్రాంతంలో ఎటువంటి వ్యవసాయానికి అనుకూలంగా లేనందువలన పశువులు పాక వేసుకోవడం జరిగింది, ఈ విషయాన్ని కొంతమంది పెత్తందారులు తమ రాజకీయ పలుకుబడిని వినియోగించి అధికారులు పై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ భూమి జిరాయితి భూమిని విశాఖ పట్నంలో ఉన్న ముని కోటి శ్రీనివాసు శాస్త్రి గారిది అని పోలీసు వారు చెబుతున్నట్లు, ఈ భూమి ముద్దాడ రామారావు జిరాయితి అని ఎమ్మార్వో చెప్పినట్లు తెలుస్తుందని , అసలు ఈ భూమి ఎవరికి వారే నాదంటూ ముందుకొస్తున్నారని తెలిపారు. ఎవరిదో రెవెన్యూ అధికారులు స్పష్టం చేయాలని ఆయన కోరారు. అంతేకాదు సుమారు 30 సెంట్లు కొండ పోరంపోగు భూమిని అనేక సంవత్సరాలుగా దళితుల అనుభవం ఉందని ఆయన తెలిపారు స్థానిక రెవెన్యూ అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేసి దళితులకు పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు, దళితులంటే గిట్ట నీ మజ్జద ఆనందరావు, మజ్జద ఉమా వారి రాజకీయ పలుకుబడి నీ ఉపయోగించి భూమి దళితులకు దక్కకుండా చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కిర్రి శ్రీను, కిర్రి కుసిరాజు, దేవాది రామారావు, కిర్రి దేవి, దేవాది అక్కమ్మ, సీఐటీయూ నాయకులు కాల నరసింహ, కెవిపిఎస్ నాయకులు తలచేంద్రిమోహన్రావు, దివ్వల రమణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలులో బాబు విఫలం - చింతాడ

విశాలాంధ్ర-ఆమదాలవలస: పరిపాలన చేతకాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలు ప్రతిపక్షాలపై ఎదురు దాడి చేయడమే చంద్ర బాబు ఏకైక లక్ష్యమని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. రీ కాల్ మేని ఫెస్టో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆర్ఆర్ కాలనీ గాజుల కొలివలస గ్రామాల్లో సర్పంచ్ మొండేటి కూర్మారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదల కు అందించిన పథకాలను ఏడాది కాలం పాటు ఓటమి ప్రభుత్వం నిలిపి వేసిందని ఆరోపించారు.40 ఇయర్స్ ఇండస్ట్రీ అంటూ అధికారం చేపట్టి పేద ప్రజల రక్తాన్ని కూటమి నాయకులు జలగల్లా పీల్చేస్తున్నారని విమ ర్శించారు. వైసిపి హయాంలో నిర్మించిన భవనాలను నిర్వీర్యం చేయడంలో ప్రభుత్వం తల మునకలైందన్నారు. అన్ని హంగులతో నిర్మించిన పాఠశాల భవనా లను నియోజకవర్గంలో 27 పాఠశాలను మూసివేసి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు ప్రోత్సహించిన వైనం చంద్రబాబుది అన్నారు. మనకి ఓటు హక్కు ఉంది కనుక మనుషుల్లా చూస్తున్నారు కానీ లేకుంటే మన అందరినీ హతమార్చే శక్తి చంద్రబాబుకు ఉందని విమర్శించారు. ఎంపీపీ ప్రతినిధి మండల పార్టీ అధ్య క్షులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, పి ఏ సి ఎస్ మాజీ అధ్యక్షులు గురుగు బెల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మంత్రుల ద్వారా లీకు లిచ్చి ఆంధ్ర ని అమ్మేయా లంటూ ఒకరు పేదవారికి పథకాలు ఇస్తే వారు బలోపేతం అవుతారని ఉద్దేశంతో వారిని నిలు వరించే చర్యలు చేపడుతున్నా రన్నారు. ప్రభుత్వం ఈ 14 నెలల్లో పేద ప్రజలకు వివిధ పథకాల ద్వారా 85 వేల కోట్లు బకాయి పడ్డారని గుర్తు చేశారు. అర్హ తను బట్టి పథకాన్ని అందించే ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అయితే ఆ పథకాలను ఎలా కత్తిరిం చాలన్న నైజం చంద్రబాబుది అన్నారు. పింఛన్లు లో కోత విధించెందుకు దివ్యాంగులను ఆసుపత్రులకు పరిగెత్తించిన నిరంకుశ పాలకుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ప్రతి చోట పాలకుల నిర్వాహకాన్ని ఎండగట్టాలని తెలిపారు. బాబు ఇచ్చిన హామీలను ఎందుకు చేయలేదు అని వివరించి నిలదీయండి పొత్తులతో ప్రజలను మోసగించి గెలిచి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను మరచి మరచి ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తుడు చంద్రబాబు అని అన్నారు. ఈ కార్య క్రమంలో దన్నాన అజయ్, సర్పం చ్ సైలాడ దాసు నాయుడు పొన్నాడ రామా రావు, దమ్మా శ్రీను, గోక శ్రీనివాసరావు అంబటి లక్ష్మణ రావు, వైసిపి అభిమానులు కొల్లివలస ఆర్ఆర్ కాలనీ కార్య కర్తలు పాల్గొన్నారు.

ఏకీకృత నెట్‌వర్కింగ్ తో ప్రయోజనం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో అన్ని విభాగాలకు ఏకీకృత నెట్వర్కింగ్ ఏర్పాటుతో ప్రయోజనమని ఏయూ సైబర్ సెక్యూరిటీ సెంటర్ సమన్వయకర్త, సీఎస్ఈ విభాగం ఆచార్యులు డాక్టర్ వి. వల్లికుమారి అన్నారు. వర్సిటీని ఆమె బ ధవారం సందర్శించారు. కంప్యూటర్ నెట్వర్కింగ్‌లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి తీసుకోవల్సిన చర్యలను వివరించారు. వైఫై కనెక్టివిటి, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. వర్సిటీలో క్వాంటమ్ టెక్నాలజీని వినియోగించే విధానాన్ని వివరించారు. వర్సిటీలోని నెట్వర్కింగ్‌కు సంబంధించిన వివరాలు, సమస్యలపై ఒక నివేదికను అందజేస్తే వీటి పరిష్కారానికి సూచిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ సీహెచ్. రాజశేఖరావు, స్పెషలాఫీసర్ డాక్టర్ సామ్రాజ్యల క్ష్మి, టి.భవాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వల్లికుమారిని సత్కరించారు.

డ్రోన్ ద్వారా ఎరువులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను వినియోగించుకోవడం ద్వారా సులభతరంగా పంట నిర్వాహణ చేసుకోవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు భవానీ శంకర్ రావు అన్నారు. బుధవారం మండలంలో బిర్లంగి గ్రామంలో నానో యూరియా, నానో డీఏపీ డ్రోన్ స్ప్రేయింగ్ ప్రద ర్శన మండల వ్యవసాయాధికారి అజయ్‌కుమార్ ఆధ్వ ర్యం లో నిర్వహించారు. అందులో భాగంగా డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీ విధానాన్ని రైతులకు పరిచ యం చేశారు. డ్రోన్ పిచికారీ ద్వారా పంటలపై సమానంగా, తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎరువు లు వేయవచ్చని, కార్మిక భారం తగ్గి, సమయం, వ్యయం ఆదా అవుతాయని, నేల కాలుష్యం తగ్గుతుందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పావని, సాయిచరణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

బెంతొరియాల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నియోజకవర్గంలో బెంతొరియా కులస్థులు దశాబ్ధాల కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీటి సమస్య తీవ్రత పెరుగుతుందని, నియోజకవర్గ సమస్యలపై జనసేన పార్టీ అధినాయకత్వం తగిన దృష్టి సారించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుని, జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ కోరారు. పార్టీ జిల్లా స్థాయి సమీక్షలో భాగంగా శ్రీకాకుళంలో నిర్వహించిన సమావేశంలో లోల్ల రాజేష్ మాట్లాడుతు వంశధార నుండి పూర్తి స్థాయిలో నీటిని నియోజకవర్గంలో ప్రతీ ప్రాంతానికి అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, పిల్లల చదువులకు అవసరమైన కుల ధృవీకరణ పత్రాలను బెంతొరియాలకు జారీ చేయించాలని విన్నవించారు.

పథకాలు అమలులో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-మందస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీలతో మోసం చేసిందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎంపీపీ డొక్కరి దానయ్య, మందస మండల వైసీపీ అధ్యక్షులు దల్లి జానకి రెడ్డి, ఎంపీపీ డొక్కరి దానయ్య విమర్శించారు. బుదవారం మందస మండలం పితాతోలి పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో నాయకులు వారు ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఏ దాది జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో సాధ్యం కానీ మోసపూరితమైన హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తుందని అన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు నిలదీయాలని కోరారు .కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు చింతాడ గణపతి,వైసీపీ నాయకులు బాడ జగన్నాయకులు,మురపాల నారాయణ మట్టా గణేష్ తో పాటు సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

సమన్వయం, సహకారంతో అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గంను అందరం సమన్వయం..సహకారంతో అభివృద్ధి చేద్దామని.. పదవి అన్నది అధికారం కాదని బాధ్యత అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, దీనికి నిదర్శనం పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు అని అన్నారు. ఆయనకు అందివచ్చిన పదవిని బాధ్యతతో పనిచేసి రైతులకు మేలు చేకూరే విదంగా పనిచేయాలని ఆకాంక్షించారు. 2019 నుంచి నాపై జరిగిన మానసిక దాడిని తట్టుకొని మీ అందరి ఆధరభిమానాలతో ఈ స్థాయిలో ఉన్నానన్నారు. అధికారం ఉన్నా లేకపోయిన ప్రజలకు సేవలు అందించిన వారే నిజమైన ప్రజానాయకులని అన్నారు.

గతంలో జిల్లాలో హుందా రాజకీయాలు ఉండేవని వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నీచమైన రాజకీయాలు వచ్చాయన్నారు. మాజీ మంత్రి డా. అప్పలరాజు గతంలో గౌతు కుటుంభాన్ని లక్ష్యంగా చేసుకొని అధికారంలో ఉన్న నియోజకవర్గానికి ఏమి చేయలేకపోయారన్నారు. ఐదేళ్ల పాటు తమ పార్టీని అణగదొక్కేందుకే ప్రయత్నాలు చేశారన్నారు. తాము అధికారం చేపట్టి మొదటి ఏడాది లోనే 80 శాతం పనుల పూర్తి చేసుకున్నామన్నారు. పదవీ కాలంలో ప్రజలకు ఎంత మంచి చేశామనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరూ సమన్వయం అందించాలని ఆశిస్తున్నాన్నారు. మన ప్రత్యర్థి బలమైన వ్యక్తి కాదని, మనలో విభేధాలను అయన అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యకర్తలు కింద స్థాయి నాయకులకు గౌరవించి గొలుసుకట్టు ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. మాజీ మంత్రి డా.సిధిరి పాలనలో కొండలు కొల్లకొట్టడం, ఎఫ్ఐఆర్ లేకుండా టిడిపి కార్యకర్తలను జైలుకు పంపడం వంటి నీచ రాజకీయాలకు పాల్పడ్డారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మనమంతా సమన్వయంతో పనిచేసి శతశాతం విజయం సాదిస్తే నాకు లక్ష ఓట్లు మెజారిటీ వచ్చినట్లుగా భావిస్తాన్నారు. ఇప్పటికి మనం చేసింది గోరంతేనని, చేయాల్సింది చాలా ఉందన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ పదవిని వన్నె తెస్తా : చైర్మన్ వంకల కూర్మా రావు పలాస పిఎసిఎస్ చైర్మన్ పదవికి వన్నె తెచ్చే విదంగా పనిచేసి, రైతులకు ఉపయోగపడే విదంగా పనిచేస్తానని పలాస పిఎసిఎస్ చైర్మన్ వంకల మాధవరావు అన్నారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ, కోసం సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే పదవులు వస్తాయని గౌతు కుటుంభం నిరూపించి తనకు పదవి ఇచ్చారని ఆ కుటుంభానికి రుణపడి ఉంటానని అన్నారు. అదే విదంగా రైతులకు ఎల్లవేలళా అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన పరిష్కరించే విదంగా చర్యలు చేపడతానని అన్నారు. పిఎసిఎస్ నుంచి రైతులకు అందవలసిన అన్ని సౌకర్యాలు అధికారులు బాగస్వామ్యంతో అందించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు పిఎసిఎస్ చైర్మన్ వంకల మాధవరావు, వైస్ చైర్మన్ బొడ్డు దుష్యంత్తో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో ఏఏంటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, టిడిపి జిల్లా కార్యదర్శి పి.విఠల్, సిహెచ్ సి డైరెక్టర్ దడియాల నరసింహులు, వజ్రపు కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు కణితి సురేష్, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, కుత్తుమ లక్ష్మణకుమార్, వడ్డి యాదగిరి, కొర్ల కన్నారావు, లబ్బ రుద్రయ్య, పిరియా రమణ,టి.గంగారాం, సీఈఓ శ్రీనివాసరావు, కోఆపరేటివ్ అధికారి కణితి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణాభివృద్ధిలో భాగంగా సెంటర్ లైటింగ్, డివైడర్లు మెరుగుపర్చడానికి చర్య లు తీసుకోవడం జరుగుతుందని సుడా ఎస్.ఈ పి.సుగు ణా కర్ అన్నారు. బుధవారం పట్టణంలో పర్యటించి డివైడర్ల నిర్మాణం, సెంటర్ లైటింగ్ కోసం తీసుకోవాల్సిన చర్యల పై ఏ.ఈ జగదీష్, కమీషనర్ ఎన్. రమేష్‌లతో కలిసి పరిశీలించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-మందస: మండలం పొత్తంగి ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా పని చేసి ఇటవల బదిలి అయినా టి మురళి, బి చిరంజీవి, జి వసంతనాయుదులకు బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయుల చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందస మండల వైస్సార్ సిపి అధ్యక్షులు దల్లి జానకిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు డిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు కవితారాణి, చంద్రశేఖర్, జీరు విజయ్, మద్దిల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మ తల్లికి గాజులతో అలంకరణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లిని శ్రావణమాసం, శ్రావణ గురువారం ను పురస్కరించుకొని అమ్మవారికి ఎంతో ఇష్టమైన గాజులతో అలంక రించారు. భక్తులకు నిలువెల్లా గాజుల అలంకరణతో గురువారం అమ్మవారు దర్శనం ఇవ్వను న్నారు. అందుకోసం ఆలయ పురోహితులు కమ్మకట్టు రాజేష్ రంగురంగుల గాజులతో అమ్మవారిని ఎంతో ఆకర్షణీయంగా తయారు చేశారు. ఈ శ్రావణ మాసంలో గాజులతో అలం కరించిన అమ్మవారిని దర్శించుకుంటే ఎంతో మోక్షం కలుగు తుందని, కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. గురువారం నాడు శ్రావణమాసాన్ని పురస్కరించుకొని చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు తల్లిని దర్శించుకునేందుకు వస్తారు.